నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12



ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్‌ను కలిసి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# ఆలేరు, భువనగిరిలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం

## 50వేల మెజార్టీతో గెలుపు

- లక్ష మందితో ఆలేరులో సీఎం కేసీఆర్ సభ
- భువనగిరికి కోమటిరెడ్డి చేసిందేమీ లేదు
- ఇక్కడి ప్రజలకు ఆయ క్షమాపణలు చెప్పాలి
- లేకుంటే ప్రజలే తరిమికొడుతారు
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్య గౌడ్
- సమష్టిగా కృషి చేద్దాం.. గులాబీ జెండా ఎగురేద్దాం : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

2లో..

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని, వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆలేరు, భువనగిరిలో ముచ్చటగా మూడోసారి గెలుబోతున్నారని తెలిపారు. ఆలేరులో 50వేల భారీ మెజార్టీతో గొంగిడి సునీతామహేందర్ రెడ్డి విజయం సాధిస్తారని చెప్పారు. భువనగిరి పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఈ నెల 29న సీఎం కేసీఆర్ సభ కోసం ఏర్పాట్లు ప్రారంభించామని, లక్ష మందితో సూపర్ సక్సెస్ చేసేందుకు ప్రణాళిక

మిగతా 2లో...





# ఇక పేదలకు సన్నబియ్యం

## తెలంగాణ అన్నపూర్ణ పథకాన్ని ప్రకటించిన సీఎం కేసీఆర్

5లో..

- మ్యానిఫెస్టోలో పొందుపరిచ్చిన బీఆర్‌ఎస్
- అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సరఫరా
- జిల్లాలో **2,16,942** కుటుంబాలకు ప్రయోజనం
- ప్రస్తుతం నెలకు **4,220** మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ
- సర్వత్రా హర్షాతిరేకాలు
- ఇప్పటికే స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్‌వాడీలకు సన్నబియ్యం

తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మరో చరిత్రాత్మక పథకానికి శ్రీకారం చుడుతున్నారు. పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా తెలంగాణ అన్నపూర్ణ పథకాన్ని ప్రకటించారు. అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. దాంతో జిల్లాలో 2,16,942 కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రేషన్ కోటా పెంచారు. ప్రతి నెలా రూపాయికే కిలో బియ్యం చొప్పున నెలకు 4,220 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే సర్కారు స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీలకు ఠంఛన్‌గా సన్నబియ్యం అందుతున్నది. ఇప్పుడు పేదలందరికీ ఇస్తామని ప్రకటించడంతో సబ్బండ వర్గాలు స్వాగతిస్తున్నాయి.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)



సంస్థాన్ నారాయణపురం మండలం ఐదుదోనాల తండాలో మిషన్ భగీరథ నీళ్లు పట్టుకుంటున్న గిరిజన మహిళ

# స్వచ్ఛ జలం రోగాలు దూరం

## మిషన్ భగీరథతో దూరమైన కలరా, డయేరియా

- ఏ సీజన్‌లోనూ కనిపించని కలుషిత నీటి వ్యాధులు
- దవాఖానల లెక్కలే ఇందుకు నిదర్శనం
- జిల్లాలో 17 మండలాలు, 6 మున్సిపాలిటీలకు అందుతున్న మిషన్ భగీరథ నీరు
- రూ. 884 కోట్లతో ట్యాంకులు, పైపులైన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం

4

సమైక్య పాలనలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఉండేవి. బోర్లు, బావుల నుంచి నీటిని తెచ్చుకొని తాగే పరిస్థితి. నీటిలో ఫ్లోరోసిస్ ఉండడంతో ఎంతోమంది ఎముకల నొప్పులతో బాధపడే వారు. కాళ్లు, చేతులు, నడుము వంకర పోయి కొందరు జీవచ్ఛవాలుగా మారారు. ఇక వర్షాకాలం వచ్చిందంటే కలరా, డయేరియా వంటి వ్యాధులు చుట్టుముట్టేవి. ఆస్పత్రులన్నీ రోగులతో నిండిపోయేవి. మారుమూల గ్రామాలు, తండాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉండేది. వీటన్నింటినీ దూరం చేసేలే ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారు. 2016 నుంచి ఇంటింటికీ సురక్షిత తాగునీటిని అందిస్తున్నారు. దాంతో కలుషిత నీటి వ్యాధులు దూరమయ్యాయి. కలరా, అతిసారం వంటి వ్యాధులు కనుమరుగయ్యాయి. ఫ్లోరోసిస్ అనే మాటే లేదు. ప్రస్తుతం దవాఖానలకు సాధారణ జ్వరాలు, ఇతరత్రా కేసులు మాత్రమే వస్తున్నాయని వైద్యులు చెప్తున్నారు. జిల్లాలోని 17 మండలాల్లోని 769 గ్రామీణ ఆవాసాలు, 6 మున్సిపాలిటీల్లో 1,84,546 ఇండ్లకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వం రూ. 884 కోట్లు ఖర్చు చేసి తాగునీటిని అందిస్తున్నది.

– యాదగిరిగుట్ట, అక్టోబర్18

# బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి

- విపక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక



భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్ యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

8లో..